# నేడు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాడేరు పర్యటన

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 09**

రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ, గిరిజన శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి ఈ నెల పదవ తేదీ(బుధవారం)న జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.ఆమె పదవ తేదీ బుధవారం ఉదయం 06.30 గంటలకు సాలురులో బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 11.00 గంటలకు పాడేరు చేరుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొంటారు.అనంతరం మ. 02.10 గంటలకు పాడేరు ఐటిడిఏ గెస్ట్ హౌస్ నందు టిడిపి నాయకులతో సమావేశమవుతారు. అనంతరం సా.04.00 గం.లకు పాడేరు నుండి విశాఖపట్నంకు బయలుదేరి వెళతారు అని తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

అధికారులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్









**విశాఖ సిటీ,పెన్ పవర్, జూలై 09**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11వ తేదీన జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లా అధికారు లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్ర మాణ స్వీకారం అనంతరం తొలిసారిగా ము ఖ్యమంత్రి విశాఖకు విచ్చేస్తున్నారని,ఆయ న పర్యటన ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు ఉండరాదని స్పష్టం చేశారు. కొందరు అధి కారుల్లో నిర్లిప్తత ధోరణి కనిపిస్తుందని, దాన్ని విడనాడి స్వంత కార్యక్రమంలా భావించి పర్యట నను విజయ వంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం సన్నాహక ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం మెడ్ టెక్ జోన్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె.ఫ క్కీరప్ప, జీవీఎంసి కమిషనర్ సీ.ఎం. సాయికాంత్ వర్మ లతో కలిసి జిల్లా అధికారులతో ఆమె సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నం ప్రాంతమంటే సంతో షాలకు, ఆనందాలకు నిలయమని, ఇక్క డ మౌళిక వసతులు పెంచాల్సిన అవసరం ఎంతై నా ఉందని తెలిపారు. ఈ ప్రాంతమంటే ముఖ్య మంత్రికి చాలా ఇష్టమని, అందుకే దీనిపై సీ.ఎం ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు గావించాలని, పటిష్ట భద్రతను ఏర్పాటుచేసి, విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపు రం నుంచి 11 వ తేదీ మధ్యాహ్నం 1.45 గం.లకు స్టీల్ ప్లాంట్ లోని మెడ్ టెక్ జోన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుంటార న్నారు. మధ్యాహ్నం 2.30గం.ల నుంచి 3.30 గం.ల వరకు సీ.ఐ.ఐ ఆధ్వర్యంలో జరిగే జాతీ య మండలి సదస్సు లో పాల్గొంటారని అన్నా రు. 3.30గం.ల నుంచి 4.30గం.ల వరకు మెడ్ టెక్ ఉద్యోగులతో ముఖాముఖి అనంతరం అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు మందుల తయారీ యూనిట్లను ప్రారంభిస్తారని తెలిపారు. తదుపరి ఎయిర్ పోర్ట్ కు చేరుకొని, సాయంత్రం 5.00గం.ల నుంచి 6.00గం.ల వరకు ఎయిర్ పోర్ట్ లాంజ్ లో విశాఖలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా మెట్రో రైలు, ఎన్.హెచ్.ఏ.ఐ, వి.ఎం.ఆర్డి.ఏ, జీ.వీ.ఎం.సి, తదితర విభాగాలు, జిల్లా అధికారులతో సమీక్షించి, విజయవాడకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ హోమ్ శాఖ మంత్రికి వివరించారు. జిల్లా అధికా రులందరూ వారికి అప్పగించిన బాధ్య తలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని, పర్యటన చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో జీ వీ.ఎం.సి అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మ యూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మో హన్ కుమార్,రెవిన్యూ డివిజనల్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరా వు,ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజి నీర్లు కె.కాంతిమతి, ఎల్. మహేంద్రనాథ్, జెడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం.పోలినా యుడు, ఇతర జిల్లా, పోలీస్ అధికారులు, మెడ్ టెక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్

## మా రహదారిపై దృష్టి పెట్టండి

ఆ రోడ్లో ప్రయాణం నరకప్రాయమే..

మారుమూల ప్రాంత రహదారులపై అధికారులు దృష్టి పెట్టాలి

గుత్తేదారుడి నిర్లక్ష్యంతో ఆగిన రోడ్డు పని

అధికారులకు తెలియజేసిన పట్టించుకోని వైనం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ గ్రామపంచాయతీ లో నిర్మిస్తున్న రహదారి నిర్మాణం ఏళ్ల తరబడి సాగుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారు. ఈ రహదారి టెండర్ పాడుకున్న గుత్తేదారుడు తనకు ఇష్టం వచ్చినట్లు రహదారి నిర్మాణాన్ని చేపట్టడంతో కురుస్తున్న వర్షాలు వలన రహదారి పూర్తిగా ఛిద్రమై తీవ్ర ఇబ్బందులు కలిగే పరిస్థితి నెలకొంది.ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం అందించిన ఆయా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమకేమీ పట్టనట్లు ఉంటునారు.మారుమూల మావోయిస్టు ప్రాబల్య ప్రాంతమైన అమ్మవారి దారకొండకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు సమకూర్చి రహదారి నిర్మాణాన్ని జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చేపడుతున్నారు.అయితే ఇటీవల కాలంలో ఈ రహదారి పనులను గుత్తేదారుడు నిలిపివేయడంతో కురుస్తున్న వర్షాల వలన మళ్లీ రహదారి పూర్తిగా పాడైపోయింది.దీంతో ప్రతిరోజు ఈ ప్రాంతం గుండా ప్రయాణించే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.గత వారం నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన రహదారి పూర్తిగా పాడైపోయింది.దీంతో సుదూర ప్రాంతాల నుండి వస్తున్న గర్భిణీ స్త్రీలు ప్రజలు సకాలంలో చేరడానికి చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.మంగళవారం ఆసుపత్రి సేవలు కోసం గర్భిణీ స్త్రీలు సపర్ల ఆసుపత్రికి వస్తుండగా జీపు గోతిలో దిగబడిపోవడంతో ఆశా వర్కర్లు,గర్భిణీ స్త్రీలు తమ బాధలను భరిస్తూ గోతులను రాళ్లతో కప్పుకోవడం పలువురిని ఆవేదనకు గురి చేసింది.ఇప్పటికైనా అల్లూరి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని అమ్మవారి దారకొండ రహదారి వేగవంతంగా పూర్తయ్యే విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కోరుతున్నారు.

# పెన్ పవర్ రిపోర్టర్ కుటుంబానికి పరామర్శించిన

# జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09**

మండలంలో పెన్ పవర్ పాత్రికేయుడు కిముడు రాంబాబు కుటుంబానికి మంగళవారం ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరామర్శించారు. ఇటీవల కడుతుల గ్రామానికి చెందిన కిముడు రాంబాబు పెన్ పవర్ పాత్రికేయుని కుమారుడు జాన్సన్ (11) అనారోగ్యం కారణంగా విశాఖ కేజీహెచ్ లో వైద్యసేవలు పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో చైర్ పర్సన్ సుభద్ర కడుతుల గ్రామంలో చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి, ధైర్యపరిచారు. కుటుంబానికి తాము ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాంబాబుతో మాట్లాడి కుటుంబ పెద్దగా ధైర్యంగా ఉండాలని అప్పుడే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉంటారని పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామరాజు, అర్జున్, త్రినాధ్, రామమూర్తి సుభాష్ చంద్ర, ముల్య, లోక్కిరాం, రాంబాబు, స్థానిక ఎంపీటీసీ కమల వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసిపి జెసిఎస్ కోఆర్డినేటర్ జగబందు, మూర్తీ, బి దామోదరం, జె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బురదమయం జంగంపాడు గ్రామ రహదారి

## రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తుల డిమాండ్







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధీ మండలం రింతాడ పంచాయతీకి చెందిన జంగంపాడు గ్రామ రహదారి బురదమయంగా మారింది. కనీసం మనిషి నడవటానికి కూడా సాధ్యం కానీ రీతిలో రోడ్డు బురదమయంగా మారింది.జంగం పాడు గ్రామానికి వెళ్లే రోడ్డుకు 8 సంవత్సరాల క్రితం రోడ్డుపై గ్రావెల్, మెటల్ వేసి వదిలేసారు.దీంతో రోడ్డు బురదమయంగా మారింది. గ్రామస్తులు బయటకు రావాలన్న ఈ రహదారి మీదుగానే వెళ్లాలి.వర్షం పడితే అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి.అనారోగ్య పరిస్థితులు సంభవిస్తే అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి.దీంతో గ్రామస్తులు రోడ్డు సౌకర్యం కల్పించమని అధికారులకు ఎన్నో మార్లు వేడుకున్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు రోడ్డు మంజూరు అయ్యింది ఎన్నో మార్లు చెబుతున్నారు కానీ రోడ్డు పనులు ప్రారంభించింది మాత్రం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి జంగం పాడు గ్రామానికి రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# భారీ వర్షానికి కొట్టుకుపోయిన కొత్తవీధి కాజ్ వే...!

## రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు.



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 9**

మండలం లోని సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నల్లగొండ కొత్తవీధి -నల్లగొండ ల రోడ్డుమధ్య కాజ్ వే పూర్తిగా కొట్టుకుపోయింది. దింతో ఆయా గ్రామాలతో పాటు, పంటపొలాలకు వెళ్లే రైతులకు, బడికి వెళ్లే పిల్లలు,ఇతరలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. రెండు రోజులుగా ఈ ప్రాంతంలో వర్షాలు అధికంగానే కురుస్తున్న సోమవారం సాయింత్రం నుండి ఎడతెరుపు లేని వర్షం కురిసింది. దింతో కొండగెడ్డల పై నుండి నీటి ప్రవాహ ఉధృతికి నల్లగొండ -నల్లగొండ కొత్తవీధి రోడ్డు మధ్యలో ఉన్న కాజ్ వే పూర్తిగా కొట్టుకుపోయింది. దింతో గెడ్డ అవతల ఉన్న కొత్తవీధికి చెందిన ప్రజలు, పాఠశాలకు వెళ్లాల్సిన బడి పిల్లలు రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని టీడీపీ గ్రామ పంచాయతీ ఇంచార్జి లోతా సింహాచలం తెలిపారు. దీనిపై మండల అధికార్లు, పరిశీలించి తగిన కొట్టుకుపోయిన కాజ్ వే నిర్మాణం ఎత్తు లో నిర్మించి కొత్త వీధి ప్రజలు, బడి పిల్లల రాకపోకలు పునః రుద్దానించాలని లోతా సింహాచలం తో పాటు నల్లగొండ మాజీ సర్పంచ్ జంపా చిన్నబ్బాయి, గ్రామస్తులు జిల్లా కలెక్టర్, మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే ఈ రెండు గ్రామాల మధ్యలో కొట్టుకుపోయిన కాజ్ వే నిర్మాణం చేయకపోతే రానున్న వర్షాకాలం లో కొత్తవీధి ప్రజలు మరింత ఇబ్బందులు ఏదురుకోవాల్సి వస్తుందని అధికార్లు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక విన్నపం చేస్తున్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో గంజాయి నిర్మూలన

# గంజాయి నియంత్రణకు చర్యలు

### విద్యా సంస్థలలో అవగాహనా క్లబ్బులు -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 09**

ప్రత్యామ్నాయ పంటలతోనే గంజాయి సాగు నిర్మూలన సాధ్యమని,తద్వారా యువత పెడత్రోవన పడకుండా చర్యలు చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, గంజాయి సాగు చేస్తున్న రైతులను పోలీసు శాఖ ద్వారా గుర్తించి వారికి గంజాయి సాగు వల్ల కలిగే సమస్యలను, ప్రత్యామ్నాయ పంటల వల్ల కలిగే లాభాలను వివరించి ప్రత్యామ్నాయ పంటల వైపు ఆకర్షించాలని సూచించారు. ముందుగా ఎస్పి తుహిన్ సిన్హా వర్చువల్ విధానంలో మాట్లాడుతూ గంజాయి సాగు వివరాలు,గంజాయి సాగు చేసే వారిపై తీసుకుంటున్న చర్యలు, కేసుల వివరాలను,పరివర్తన ద్వారా వారిలో తీసుకు వచ్చిన మార్పులను కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పెదబయలు,చింతపల్లి, జి.మాడుగుల,జికె వీధి,అరకు, పాడేరు,హుకుంపేట తదితర తొమ్మిది మండలాలపై గంజాయి సాగు ప్రభావం ఉందని,గతంలో సుమారు 7,500 ఎకరాలలో పంట సాగు ఉండగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పులు తీసుకు రావడం జరిగిందని, తద్వారా గత ఏడాది గంజాయి సాగు 1,039 ఎకరాలకు పడిపోయిందని వాటిని ధ్వంసం చేయడం జరిగిందని వివరించారు.గంజాయి సాగు రైతులపై కేసులు నమోదు చెయడం,ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్ళించడం, ఇతర శిక్షణలు ఇవ్వడం, తదితర కారణాల వల్ల సాగు విస్తీర్ణం అనుకోని విధంగా తగ్గిందని,దానిని పూర్తిగా నిర్మూలించ వలసి వుందని చెపారు.రైతులు సిల్వర్ ఓక్, కాఫీ పంటలపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు.

కలెక్టర్ స్పందిస్తూ గంజాయి పంట పండించే వారిపై, రవాణా చేసేవారిపై,అమ్మే వారు,కొన్న వారిపై ఒక వైపు కొరడా ఝులిపిస్తూనే, ఇంకో వైపు వారిలో అవగాహన పెంచి గంజాయికి ప్రత్యామ్నాయంగా బతుకు తెరువుకు గల అవకాశాలను అందజేయాలని కలెక్టర్ వివరించారు.పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు పొందిన వారి





వివరాలు సేకరించి గ్రామాల వారీగా గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదేవిదంగా గంజాయి సాగు రైతులు గంజాయి పండించే భూములను గుర్తించి ఆయా భూములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అటవీ హక్కుల భూమిలో సాగు చేస్తే అటవీ శాఖ వారు పట్టా రద్దు చేయడంలాంటి చర్యలు చేపట్టాలన్నారు.చెక్ పోస్టుల వద్ద తనిఖీలు పటిష్టం చేయాలన్నారు.గంజాయి సాగు,రవాణా,వినియోగంపై ముందుగా చర్యలు తీసుకోవాలని తదుపరి వారి పునరావాసం గుర్చి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ ఉద్యాన,రెవెన్యు శాఖలు గ్రామాల వారీగా గుర్తించి ప్రత్యామ్నాయ పంటలు ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలన్నారు.వారు క్షేత్ర స్థాయిలో మారుమూల గ్రామాలు పర్యటించి గంజాయి సాగు నుండి రైతులను బయటకు తీసుకు రావాలన్నారు.డిఆర్డిఎ దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి వాడకం నియంత్రణపై క్లబ్బులను ఏర్పాటు చేసి చర్చించాలని సూచించారు.స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని, మొబైల్ నంబర్ ఇచ్చి గంజాయి సాగు,రవాణా, వినియోగంపై సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య అక్షరాస్యత పై అవగాహనా కల్పించాలని, డి-ఎడిక్షన్ కేంద్రాలు,మానసిక వికాస కేంద్రాల ద్వారా వినియోగదారులలో మార్పులు తీసుకురావాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులకు అందుకు అవసరమైన శిక్షణను ఇచ్చి వారి ద్వారా అవగాహన కల్పించాలన్నారు.కాఫీ బోర్డు ద్వారా అవసరమైన శిక్షణలు ఇప్పించి కాఫీ స్టాళ్ళ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,స్కిల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా ఇతర శిక్షణలు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్పైసెస్ బోర్డు ద్వారా యాలకులు లాంటి సుగంధ ద్రవ్యాల పంటల సాగుకు గల అవకాశాలు పరిశీలించి ఆయా పంటలను ప్రోత్సహించాలని, సూక్ష్మ పరిశ్రమల ద్వారా 35 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చేయాలనీ సూచించారు.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ,పోలీసు శాఖ గంజాయి రైతుల, గంజాయి కేసులలో పట్టుబడ్డ వారి వివరాలతో వ్యక్తిగత ప్రొఫైల్స్ సిద్ధం చేయాలని ఆదేశించారు.తద్వారా వారు కోరుకొనే రంగంలో వారికి అవకాశాలు కల్పించడానికి వీలుంటుందని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఎఫ్ఓ వినోద్ కుమార్ డిఆర్ఓ బి. పద్మాతి, ఎస్.ఇ.బి డిఎస్పి శ్రీనివాసరావు,డిఆర్డిఏ పిడి వి. మురళి, డిఇఓ పి. బ్రహ్మాజీ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, శాఖల అధికారులు బి.ఎస్. నంద్, రమేష్ కుమార్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ఎల్డిఎం నాయుడు, కాఫీ ఎడి అశోక్, స్పైస్ బోర్డ్ కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖజిల్లా.. నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా నరవ పైడిరాజు

**ఎన్ఏడి, పెన్ పవర్, జులై 9**



విశాఖజిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా నరవ పైడ్రాజును నియమించారు. కాకుండా విశాఖజిల్లాలో ఉన్న నియోజకవర్గాల వారిగా కన్వీనర్లని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్య దర్శిగా ముచ్చుపల్లి శివ అయ్యప్ప, సౌత్ కన్వీనర్ గా సి హెచ్ వి సత్యనారాయణ (శ్రీను), ఈస్ట్ కన్వీనర్ గా పొట్నూరు శంకర్, నార్త్ కన్వీనర్ గా నల్లబిల్లి సత్యనారాయణ, వెస్ట్ కన్వీనర్ గా దాసరి కృష్ణ, గాజువాక కన్వీనర్ గా ఆరిపాక రమణ, భీమిలి కన్వీనర్ గా మల్లెవలస రాము, ఎస్ కోట కన్వీనర్గా మల్లువలస సత్తిబాబును నియమించారు. ఈ సందర్భంగా నరవ పైడిరాజు మాట్లాడుతూ కమిటీ ఎన్నికై సుమారు రెండు సంవత్సరాల కావస్తుందని, ఈ కమిటీకి మరో సంవత్సరంలో ఎలక్షన్ ఉన్నందున ఇప్పటి ఉన్న పరిస్థితులపై ప్రభుత్వంతో పని చేయించుకునే విధానంగా కన్వీనర్లు ఎన్నుకోవడం జరిగినదన్నారు. భవిష్యత్తులో ఈ కమిటీలు ప్రతి నియోజకవర్గ వారిగా వాళ్ల ఎమ్మెల్యే ద్వారా నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలను అందించవలసిన బాధ్యత ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై వార్డుల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు



**గాజువాక, పెన్ పవర్, జూలై 09**

జీవీఎంసీ 66 వార్డులో సీతారాం నగర్ బిసి రోడ్ నందు జీవీఎంసీ సివో వనజ ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నుండి పిల్లలను రక్షించండి అని అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ అతిసార వ్యాధి నుండి పిల్లలను రక్షించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి అలాగే విటమిన్ ఏ సిరప్ తీసుకోవాలని శుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి అర్పి పద్మ 66వ వార్డు జనసేన నాయకులు రమణ తెలుగుదేశం పార్టీ నాయకుడు చెరుకూరి నాగేశ్వరరావు , స్వర్ణపుడి రాంబాయి, లక్ష్మణరావు ,,స్వర్ణ పూడి సత్యనారాయణ ,సరోజిని ,ఆశ లత ,గూడెపు సత్యనారాయణ, సాయిరాం, పవన్ కుమార్, రమణ, రత్న కాంత్, భాష అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఐటి శాఖమంత్రి నారా లోకేష్‌ను కలిసిన

# కిల్లు వెంకట రమేష్ నాయుడు

### పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు


**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 9**

అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో గత కొంతకాలంగా పరిష్కారం కానీ పలు సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకు వచ్చారు.నియోజకవర్గంలో గిరిజన యువతి యువకులకు కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణ అత్యవసరమని దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అలాగే నియోజకవర్గంలో గిరిజన రైతాంగానికి పూర్తిస్థాయిలో నీటి నిల్వలు అందించడానికి చెక్ డాం వ్యవస్థ మళ్లీ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మారుమూల ప్రాంతాలకు వైద్య,విద్య, రహదారి ఏర్పాట్లు చేయాలని ఆయన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు దృష్టికి తీసుకువచ్చారు.గిరిజన యువతి యువకులకు ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ కల్పించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ సమస్యలపై కిలో వెంకట రమేష్ నాయుడు తెలిపిన సమస్యలపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని అలాగే నియోజకవర్గంలో ఎటువంటి సమస్య ఉత్పన్నం అయిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసిన మీకు త్వరలో రాష్ట్రంలో ఉన్నతమైన కీలక బాధ్యతలు ఇచ్చి న్యాయం చేస్తానని ఆయన కిలో వెంకట రమేష్ నాయుడుకి మాట ఇచ్చారు.



## దాతల సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ

### సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు



**అరకులోయ పెన్ పవర్ 9**

మండలంలో సుంకరమెట్ట పంచాయతీ ఎనిమిది ఎలిమెంటరీ పాఠశాలలో 340 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి ఐదు నోట్ పుస్తకాలు దాతల సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు, వివిధ స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో జిపిఎస్ టి డబ్ల్యూ పిరిబంధ పాఠశాల, ఎంపీయుపి పాఠశాల సుంకరమెట్ట, ఎంపీపీ పాఠశాల కే బిడ్డగుడా, సంగం వలస, కిండాంగిగుడా, దండబాడు, లింబగూడా, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ తో సహా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు,పంచాయతీలో గ్రామాల అభివృద్ధితోపాటు పాఠశాల పర్యవేక్షణ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య గుర్తించిన సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చినబాబు దాతలతో సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అనునిత్యం ఆలోచించే సర్పంచ్ గా గిరిజన పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు నోట్



బుక్స్ లో లు ఇవ్వడం లేదని ఇది గుర్తించిన సర్పంచ్ 8 పాఠశాలలో 340 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీకి చర్యలు చేపట్టారు. సుంకరమెట్ట సర్పంచ్ గేమ్మెలి చిన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వైపు నుండి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాల పంపిణీ విషయంలో శ్రద్ధ చూపక పోవడంతో తరతరాలుగా నిరుపేదలైన విద్యార్థులు చదువుకి దూరం అవుతున్నారన్నారని, కేవలం టెస్ట్ బుక్స్ వర్క్ బుక్స్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని నోట్ బుక్కులు పంపిణీ చేయకపోవడంతో హోంవర్క్ చేయడానికి అవకాశం లేదని తల్లిదండ్రులు నోట్ బుక్స్ లు విక్రయించడానికి స్తోమత లేనందున అనేక ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారన్నారు,ఈ కార్యక్రమంలో రఘు, మేర బాబు ,పాంగి నానిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాలలో "5వ తరగతి"లో ఖాళీల భర్తీ కై దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ మెహన్ రావు



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 9**

కొయ్యూరు ఏ పి గురుకుల బాలుర పాఠశాల నందు 5 వ తరగతి లో ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.పాఠశాలలో 20 సీట్లు ఖాళీ లు ఏర్పడినట్టు తెలిపారు. వీటి భర్తీకై ఆసక్తి ఉన్న వారు తమ దరఖాస్తులను నేరుగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులకు నేరుగా తమ తల్లిదండ్రులతో కలిసి వచ్చి దరఖాస్తు చేయాలని ప్రిన్సిపాల్ ఈ ప్రకటన లో తెలిపారు. వారం రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన సర్టిఫికెట్స్ తో దరఖాస్తు చేయాలని ప్రిన్సిపాల్ మోహన్ రావు తెలిపారు.

## చింతపల్లి మేజర్ పంచాయతీ గ్రామ సభ



**చింతపల్లి జూలై 09 పెన్ పవర్**

తాను సర్పంచ్ గా ఎన్నిక కాబడిన నాటినుండి నేటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు.మంగళ వారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు కూడా మిత్ర పక్షాలను సమన్వయపరచుకొని పంచాయతీని ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తానన్నారు.అందుకు మిత్రపక్షాల వారు తనకు సహకరించాలని ఆమె కోరారు.పంచాయితీకి సంబంధించి ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ షేక్ నూర్ సాహెబ్, చింతపల్లి-2 ఎంపిటిసి చిందాడ జయ లక్ష్మి,తెలుగు దేశం నాయకురాలు జ్ఞానేశ్వరి,పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్,మరియు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారం గుర్తింపు ఎన్నికలకు వైయస్సార్ టి యు సి సిద్ధం



**గాజువాక, పెన్ పవర్ ,జూలై 09**

స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి ఆధ్వర్యంలో గాజువాక వై సి పి ఇంచార్జి మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్ స్టీల్ ప్లాంట్ లో వచ్చే గుర్తింపు ఎన్నికల్లో వై ఎస్ ఆర్ టీ యూ సి ఒంటరిగా పోటీ చేస్తుందని అన్నారు. పారిశ్రామిక ప్రాంత నియోజకవర్గం లో ఉద్యోగులు, కార్మికులు అందరు వై ఎస్ ఆర్ టీ యూ సి యూనియన్ నీ గెలుపు కు ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చారు . జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేట్ కరణ పై తప్పుడు ప్రచారం చేసి వై సి పి పై బురద జల్లీ ఎన్నికల్లో లబ్ది పొందారని, ఇప్పుడు కార్మికులు నిజం తెలుసుకున్నారని ప్రైవేట్ కరణ కాకుండా ఇప్పటి వరకు దమ్ము ఉన్న సి ఎం గా జగనన్న కాపాడారని ఇకపై ఆ నమ్మకం కూటమి ప్రభుత్వం ప్రైవేట్ కరణ కు అనుకూలం వల్ల భయంతో కార్మికులలో నమ్మకం లేదన్నారు. ప్రైవేట్ కరణ వ్యతిరేకంగా వై ఎస్ ఆర్ టీ యూ సి గెలిపిస్తే ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రైవేట్ కరణ వెనక్కు తగ్గే ఆలోచన చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమం లో మార్డుపూడి పరదేశి,నక్క వెంకటరమణ,పిట్టా రెడ్డి,ఎన్నేటి రమణ,సంపంగి ఈశ్వర్ రావు, కర్రీ దళినాయుడు,అండిబోయన అప్పారావు ,చిత్రడా వెంకటరమణ,దరిగి రవి,బోరా శశిభూషన్ రావు,వాసా అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇకనుండి ప్రతి నెలా ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 09**



ఈ నెల నుండి ప్రతి నేలా ఆఖరి శుక్రవారం ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని శాఖల ప్రధాన అధికారులకు సర్క్యులర్ జారీ చేస్తూ వారి వారి కింది సిబ్బందికి సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ నెలలో చివరి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## జువ్వాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న బెహరా భాస్కరరావు



**గోపాలపట్నం, పెన్ పవర్, జులై 9**

జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం మూడు గుళ్ళు దగ్గర శ్రీ జువ్వాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవములు సందర్భముగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు మహాలక్ష్మి నాయుడు, ఇల్లపు వరహాలు, సురేష్, జగదీష్ ఆలయ కమిటీ సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పన్న స్వామిని దర్శించుకున్న యలమంచిలి ఎమ్మెల్యే దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, జులై 9**

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం సింహాచలం, మంగళవారం యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్.ఆనందకుమార్, ఏఇ హరిరాజు, ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి కనకరాజు, అర్చక బృందం సాదర స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగణం, తదుపరి బేడా మండపం ప్రదక్షణ, అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనము, తదుపరి ఆలయ వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి, ఏఈఓ ఆనంద కుమార్ స్వామివారి శేష వస్త్రలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. వీరితో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ చనిపోయిన బాలుడు

**అపోలో హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత**
**ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు**
**ఎమ్మెల్యే చొరవతో మానవతా దృక్పథంతో స్పందించిన అపోలో యాజమాన్యం**
**మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించిన యాజమాన్యం**



**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 9**

ఆరిలోవలోని అపోలో ఆసుపత్రిలో మంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. చికిత్సకోసం చేరిన బాలుడు మృతి చెందడంతో రూ.11.35 లక్షలు చెల్లిస్తేగాని మృతదేహం ఇవ్వమని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులుఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు యాజమాన్యంతో మాట్లాడంతో స్పందించిన అపోలో హాస్పిటల్ వైద్యులు మానవతా దృక్పథంతో బాలుని మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరిలోవ బాలాజీ నగర్ చెందిన నిఖిల్ వెంకట సాయి 20 రోజుల క్రితం మెదడుకు సంబంధించిన వ్యాధితో అపోలో ఆసుపత్రిలో చేరాడు. ప్రారంభంలో 3.65 లక్షల రూపాయల అడ్వాన్స్ చెల్లించి తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్చారు. ఇన్సూరెన్స్ ద్వారా మరో ఏడు లక్షల రూపాయలు ఆస్పత్రికి వారు అందించారు. అయితే బాలుడు మృతి చెందడంతో మొత్తం వైద్య ఖర్చు రూ.24 లక్షలు అయ్యాయని, రెండు లక్షల రూపాయలు తగ్గిస్తున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రూ.22 లక్షలరూపాయలకు గాను ఆసుపత్రికి ఇంకా 11.35 లక్షల రూపాయలు చెల్లించాలని బాలుని తల్లిదండ్రులకు వారు చెప్పారు. బాలుడు చనిపోయి తామంతా బాధపడుతున్నామని, తమ నుంచి ఇంత పెద్ద మొత్తంలో బకాయి కోరడంసబబు కాదని తల్లిదండ్రులు అపోలో యాజమాన్యాన్ని వేడుకున్నారు. అంగీకరించకపోవడంతో కుటుంబ సభ్యులంతా ఆందోళనకు దిగారు.దీంతో పాటు స్థానిక టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు, స్థానిక టిడిపి నాయకులకు మృతుని తల్లిదండ్రులు తమ గోడు వినిపించుకున్నారు.వెంటనే మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, సమీప వార్డుల టిడిపి అధ్యక్షులు నాయకులు బుడుమూరు గోవింద్,ఒమ్మి అప్పలరాజు, గాడిసత్యం, ముగడరాజారావు, టీడీపీ కార్యకర్తలు ఆసుపత్రి వద్దకు చేరుకోని నిరసన చేపట్టారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆరిలోవ పోలీసులు అక్కడికి చేరుకుని సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు చేపట్టారు.

# ఐదేళ్లు చతికిలబడ్డ అన్ని వ్యవస్థలకు మళ్ళీ పుర్వ వైభవం వస్తాయి

**విశాఖ పార్లిమెంట్ సభ్యులు ఎం .భరత్**



**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 09**

అన్ని వ్యవస్థలకు పూర్వ వైభవం వస్తుందని విశాఖ పార్లిమెంట్ సభ్యులు ఎం.భరత్ అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుకను అం దరూ వినియోగించుకోవాలి.ఐదేళ్లు చతికిల బడ్డ అన్ని వ్యవస్థలకు మళ్ళీ పుర్వ వైభవం వస్తాయి అని తెలిపారు పర్యావరణం కాపాడు కుందాం. మళ్ళీ గృహ నిర్మాణ రంగం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఇసుకను ఆదా య వనరుగా చేసుకుని దోచుకున్నారు అని ధ్వజమెత్తారు 40 లక్షలు భవన నిర్మాణ కార్మికులను ఇబ్బంది పెట్టారు, ఇప్పుడు వారికి మంచి రోజులు వచ్చాయి అని భరోసా ఇచ్చారు. విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి మీద దృష్టి పెట్టాం.విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి కి ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. 600 కోట్లు పనులు బిడ్డింగ్ దశ పూర్తి అయింది అని తెలిపారు రైల్వే జోన్ కోసం గత ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదు. ఇప్పుడు సరైన నిర్దేశిత స్థలం అందించే దిశలో ప్రయత్నాలు చేస్తున్నా ము అని చెప్పారు స్టీల్ ప్లాంట్ మీద లిఖిత పూర్వక హామీ ఇచ్చాను. తప్పకుండా ప్రయ త్నం చేస్తానని అన్నారు కేంద్రం లోను కూటమి ప్రభుత్వం ఉంది.బాధ్యతయుతంగా పని చేసి స్టీల్ ప్లాంట్ ను కాపాడుతాం అని పేర్కొన్నారు రాష్ట్రం లో రెండు ప్రదేశాల్లో గనులు, ఇసుక అందిస్తాం. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ పూర్తి సామ ర్థ్యంతో నడవడం లేదు. స్టీల్ ప్లాంట్ విస్తరణ సమయంలో జరిగిన ఖర్చు ఇబ్బంది వైపు నడిచింది.కేంద్ర సహకారం తో స్టీల్ ప్లాంట్ సమస్య ను పరిష్కరిస్తాం. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని అంశంగా పరిశీలిస్తాం అని చెప్పారు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతు ఉచిత ఇసుక తో రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఆనందం వెల్లివిరిసింది . ఒక్కప్పుడు ఇసుక బంగారం చేసిన రోజుల నుంచి ఉచిత ఇసుకను కూటమి సాధ్యం చేసింది అని చెప్పారు ప్రభుత్వం ఏర్పడిన 15 రోజుల్లో మెగా డిఎస్సీ ఇచ్చాం పెంచిన పింఛను తో పాటు 7000 పింఛను అందించటం జరిగింది. ఇప్పుడు ఉచిత ఇసుక తో భవన నిర్మాణ కార్మికులకు మంచి రోజులు తెచ్చింది అని అన్నారు అరాచక పాలన పోయి ప్రజా పాలన నడుస్తోంది అని తెలిపారు సమావేశంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలవరశెట్టి శ్రీనివాసరావు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తారు రోడ్డు వేయటానికి ఎస్టిమేషన్ వేయించిన కార్పొరేట్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, జులై 9**

పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశానుసారం 91వ వార్డ్, బాజి జంక్షన్ నుండి 90వ వార్డ్ ఎన్ఏడి ఆల్ఫా హోటల్ వరకు ఉన్న మట్టిరోడ్ ట్రాఫిక్ సమస్య గా మారడంతో మట్టి రోడ్ స్థానంలో నూతన (బీటీ రోడ్డు) తారు రోడ్ వేయుటకు ఎస్టీమేషన్ వేయవలసిందిగా సంబంధిత అధికారులను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్, పబ్లిక్ వర్క్స్ ,సానిటరీ, మంచినీటి సరఫరా విభాగం అధికారులతో కలిసి రోడ్ నిర్మించే మార్గం లో పర్యటించి ఏవిధమైన అడ్డంకులు ఉంటే ఇప్పుడే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి పార్టీల ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ నిలబెట్టుకుంది. ఈ సందర్భంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత ఇసుక అమలుపరుస్తున్నందుకు 90వ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఆధ్వర్యంలో ఎన్ఏడి కొత్తరోడ్లో చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కొత్త రోడ్లో ఉన్న డైలీవెజ్ కూలీలు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, 91వ వార్డ్ అధ్యక్షులు నరపిన్ని సత్తి రాజు, పశ్చిమ నియోజకవర్గం మహిళ కార్యదర్శి నరవ అనూష, 90వ వార్డ్ ఇంచార్జి బాబీ, తెలుగుదేశం నాయకులు చుక్క సురేష్, చుక్క నాగిరెడ్డి, చుక్క గణేష్ రెడ్డి, పురెడ్డి శ్రీను, విష్ణు, అల్లం రమేష్, మున్న గారు, సరగడం అరుణ్, జామి గణేష్,గొల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ విజేతలను అభినందించిన ఐటీడీఏ పీవో



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 9**

గత నెల 28 ,29 తేదీల్లో తమిళనాడులోని మిట్టూరులో జరిగిన అండర్ 23 సౌత్ జోన్ నేషనల్ లెవెల్ రెజ్లింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీకి చెందిన ముగ్గురు విద్యార్థులను మంగళవారం పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ ప్రత్యేకంగా అభినందించారు. కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ కోచ్ అంబటి నూకరాజు మంగళవారం రెజ్లింగ్ విజేతలైన పాలిక బుజ్జిబాబు (55 కిలోల ఫ్రీ స్టైల్) మద్దూరి రమణ (55 కిలోలు) గంధం అశోక్ (63 కిలోలు) లతో పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేకం ప్రత్యేకంగా కలవగా, ఈ సందర్భంగా పిఓ అభిషేక్ అభినందించారు.

**మత్తు మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు**

## ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు






**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 9**

మత్తు మదకద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకోవద్దని,గంజాయి మత్తు మాదకద్రవ్యాలు వల్ల జరిగే నష్టాలు పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీకృష్ణ పురం అంబేద్కర్ గురుకులంలో 10,11, తరగతిలో చదివే విద్యార్థులకు హోం మినిస్టర్ ఆదేశాలతో డ్రగ్స్ గంజాయి, సైబర్ నేరాలు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలియజేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ వివిధ పాఠశాలలలో విద్యార్థుల డ్రగ్స్ గంజాయి వల్ల కలిగే నష్టం గురించి అవగాహన సదస్సులో నిర్వహించమని విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని,ప్రతి విద్యార్థి తనకంటూ ఒక గోల్ ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులు ఏం చేస్తున్నారు వాళ్ళ ప్రవర్తన ఏంటి విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి కుటుంబానికి సమాజా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు





**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 09**

విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు తిరుమలలో ప్రోటోకాల్ సమయం లో శ్రీవారిని దర్శించు కున్నారు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ పుట్టినరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శిం చుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితు లు ఆశీర్వచనం చేసి ,స్వామివారి తీర్థ ప్రసాద ములు అందజేశారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కుటుంబ సభ్య లు, స్నేహితుల సమక్షంలో కేక్ కట్ చేసి పద్మజ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్థానిక సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తానన్న వైటిఆర్





**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 9**

స్థానిక సమస్యలను పచ్చిమ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వై టి ఆర్ తెలియజేశారు. కరాస ప్రాంతంలో డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సమస్యలన్నీ కూడా వన్ వీక్ లో కంప్లీట్ చేస్తామని, అక్కడ ఉన్న స్థానికులకు వైటిఆర్ హామీ ఇచ్చారు. అలాగే మౌలిక ఇబ్బందులన్నీ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు విజయ్, యశ్వంత్, బాబి, సాయి, పాలు శీను, అప్పారావు, గణపతి, భాస్కరరావు, జనసేన నాయకులు గణేష్, సంతోష్, జీవీఎంసీ అధికారులు సూపర్వైజర్ మంగరాజు, సచివాలయం అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సంతోష్, స్థానికులు పాల్గొన్నారు.

## వనుగుమ్మలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప సర్పంచ్ సీతారాం

**5లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసిన చైర్ పర్సన్ సుభద్ర.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్,జూలై 09**

ముంచంగిపుట్టు మండలంలోని మారుమూల వనుగుమ్మ పంచాయతీ, వనుగుమ్మ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలతో 96 మీటర్లు డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర నిధులు మంజూరు చేశారు. ఈ జిల్లా పరిషత్ నిధులతో మంగళవారం ఉపసర్పంచ్ గొల్లోరి సీతారాం చేతులమీదుగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి, పంచాయితి సర్పంచ్ కిరసాని మిల్కీ వనుగుమ్మ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు నిధులు మంజూరు



చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకుని వెళ్లడంతో స్పందించిన జిల్లా చైర్పర్సన్ జిల్లా పరిషత్ నిధులు 5 లక్షలు కేటాయించటం జరిగిందన్నారు. దీంతో 96 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి పనులు ప్రారంభించామని ఆయన అన్నారు. డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన సర్పంచ్, వైస్ ఎంపీపీ, జిల్లా చైర్ పర్సన్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సిదేష్, సీసా చండల్, బి.సీతారాం, సీసా శాంతన్న, గోల్లోరి సోనియా, గోల్లోరి దేవా తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా నగరంలో విస్తృతంగా పర్యటన

### పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి,

**విశాఖ సిటీ, పెన్ పవర్ ,జూలై 09**

అర్ధ రాత్రి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., అకస్మాత్తుగా నగరంలో విస్తృతంగా పర్యటించి, పలు నేరాలను గుర్తించడం జరిగింది సోమవారం అర్ధ రాత్రి రెండు గంటల పాటుగా నగరంలో నెలకొన్న వాస్తవికత పరిస్థి తులను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవా లనే సదుద్దేశం తో స్వయంగా సి.పి చేపట్టిన ఈ పర్యటనలో బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, అదేవిధముగా డ్రింక్ అండ్ డ్రైవ్ చేస్తున్న ఒకరిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, వ్యభిచారం కై ఉన్న బాధిత ట్రాన్స్ జెండర్ ను అదుపులోనికి తీసుకోవడం జరిగినది, ఓవర్ లోడ్ తో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల ఆటో ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది , సిపి గారు ఇచ్చిన సమాచా రంతో నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్నకొన్ని ద్విచక్ర వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది, ఒక చోట ప్రజలు దొంగను పట్టుకొని నిర్బంధిచారని సి.పి ఇచ్చిన 7995 095799 నంబరుకు వచ్చిన సమాచారం మేరకు సిపి గారు డిసిపి (క్రైమ్స్) తో మాట్లాడి అక్కడకు





పోలీసులను తక్షణం పంపి సదరు దొంగను అరెస్టు చేయడం జరిగినది. సందర్శన లో చివరగా మహారాణి పోపేట పోలీసు స్టేషన్ కు వెళ్లిన సిపి గారు అక్కడ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరును స్వయముగా పరిశీలించి, స్టేషన్ జనరల్ డైరీ లో తన విజిటింగ్ హావర్స్ ను వ్రాయడం జరిగినది. ఈ సందర్భముగా సిపి మాట్లాడుతూ విశాఖ నగర పోలీసు కమిషనరే ట్ పరిధిలో గల ప్రజలు అందరూ 79950957 99 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, నగర ప్రజలు ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయంగా నాకు తెలియ జేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 9**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షుడు,పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి దుస్సాల్వ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాలో నెలకొన్న సమస్యలను గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు మా వంతు పూర్తి సహకారం ఉంటుందని పార్టీ కోసం జనసైనికులు నిర్విరామ కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో పనిచేసిన నాయకులకు, వీర మహిళలకు తగిన గుర్తింపు ఉంటుందని వివరించారు.

## ఉచిత ఇసుకపై వైసీప అవగాహన లేమితో వ్యాఖ్యలు: పల్లా





**గాజువాక: పెన్ పవర్, జూలై 09**

రాష్ట్ర వ్యాప్తంగా తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ వలన భవన నిర్మాణ రంగం ఊపందుకుంది అని ఎమ్మెల్యే,తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద కూటమి నేతలతో కలిసి భవన కార్మికులకు మిఠాయిలు పంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్ధం ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని దీనిపైనా వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు.ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలను హేళన చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు.ఇప్పుడిప్పుడే ఈ పాలసీ అమలులోకి వచ్చిందని,దశలవారీగా ప్రజలకు చేరువ అవుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.అన్ని రంగాల్లో రాష్ట్రం పరుగులు తీయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు.భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,జనసేన నేతలు గడసాల అప్పారావు,గంధం వెంకటరావు,నియోజకవర్గ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,రౌతు శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,మొల్లి ముత్యాల నాయుడు,అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో..

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ర్యాలీ







**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 9**

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ర్యాలీ అధికారులు నిర్వహించారు. భద్రత కోసం హెల్మెట్ ధరించండి, అది ప్రాణాలకు రక్షణ స్లొగన్స్ తో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్య, 12వ ఎం.ఎం.కోర్టు మెజిస్ట్రేట్ బి.వి.విజయలక్ష్మి , 11వ ఏ.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ ఆధ్వర్యంలో.. అనకాపల్లి కోర్టు కాంప్లెక్స్ నుండి రింగ్ రోడ్ వరకు తిరిగి కోర్ట్ కాంప్లెక్స్ ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్సిడెంట్ డేటా ఆధారంగా ఏపీలో 3703 కేసులలో 3042 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని, వీరందరూ కేవలం హెల్మెట్ దరించకపోవడం వలన ఇంతమంది చనిపోయారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదల తీవ్రత గుర్తించి, ముఖ్యంగా యువత, విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర రావు, పట్టణ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధులపై అవగాహన సదస్సు





**గాజువాక: పెన్ పవర్, జూలై 09**

అతిసార వ్యాధులుపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం అన్నారు. వార్డ్ లో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ పిల్లలకు ఏవిధమైన ఆరోగ్య సమస్య వొచ్చిన వెంటనే సమీపంలో వున్నా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.కణితి ఆరోగ్య కేంద్రం ఈవో దొర మాట్లాడుతూ పిల్లలకు వీరేచనాలు, వాంతులు, తలనొప్పి, జ్వరం, అపస్మారకస్థితి లక్షణాలు ఉన్నచో సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఎల్లప్పుడూ వేడి ఆహారం తినడం , కాచి చల్లార్చిన నీళ్లు తాగడం, ఓ ఆర్ ఎస్ ద్రవాన్ని తాగడం, తినుబండారాలు పై మూతలు పెట్టడం, ఉతికిన బట్టలు ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు, జిల్లా నాయకులు కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, పావడ రమణమూర్తి, కణితి ఈశ్వరరావు , కాంద్రేగుల శ్రీనివాస్ నాయుడు, జాన్ రమేష్, బొడ్డ సన్యాసి, జోసెఫ్, దాలయ్య, ఏటీఎన్ మూర్తి ,నాగేశ్వరరావు, ఆదినారాయణ, పాల్, మోహన్ రావు,కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఆశా వర్కర్లు, ఆర్ పిలు, గ్రామంలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం

### శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు



**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 09**

టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు ఇటీవల ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు అధ్యక్షతన మంగళ వారం జరిగింది ఈ సందర్భంగా పల్లా మాట్లాడు తూ కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు గత ఐదు సంవత్సరాలుగా ఇటు ప్రజలు అటు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని ఎవరు కూడా ఇంకా అటువంటి ఇబ్బందులు పడకూడ దని జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దృఢ నిశ్చయంతో ఉన్నారని అన్నారు అధికారంలో లేనప్పుడు ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పనిచేసి అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేసిన కార్యకర్తలు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలు దూరం అవుతున్నారని ఇప్పుడు ఆ పరిస్థితి రాకూడదని కార్యకర్తలు ప్రభుత్వంలో భాగస్వాములు చేయటానికి నామినేటెడ్ పదవుల ద్వారా వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు ప్రధానం గా ఉత్తరాంధ్ర కి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు వై.సీ.పీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలయింది రాష్ట్రం అభివృద్ధి చెందాలంటె పది సంవత్సరా లైనా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని అన్నారు ప్రభుత్వం అందించే పథకాలు ప్రజ లకు అందే విధంగా కృషి చేసి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలి అని అన్నారు విశాఖ పార్ల మెంట్ సభ్యులు ఎం.భరత్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అతిపెద్ద నగరం విశాఖపట్నం ఇక్కడ అనేక స్థానిక సమస్యలు రైల్వే జోన్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమస్యలను పరిష్కరించడానికి కలిసి కృషి చేస్తామని అన్నారు గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ఆర్థిక వనరులు లేకుండా చేసేసారని చెప్పారు.



## దోమల నివారణకు ముమ్మరంగా మలేరియా స్ప్రేయింగ్



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 9**

సీజనల్ వ్యాధులు నివారణ లో భాగంగా వెలగలపాలెం లో ముమ్మరంగా మలేరియా స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నారు. స్థానిక సర్పంచ్ ఇడవాడ రత్నకుమారి సత్యనారాయణ, మలేరియా, కార్యదర్శి సన్యాసిరావు ల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామం లో ఇంటింటికి వెళ్లి దోమల నివారణకై స్ప్రేయింగ్ జరిపిస్తున్నారు. వాతావరణం లో మార్పులు, వర్షాకాలం ప్రారంభం కావటంతో పెరిగిన దోమల తో మలేరియా, డయోరియా,డెంగ్యూ సాధారణ జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున ముందుగానే వీటి నివారణ లు మలేరియా స్ప్రేయింగ్ ఇంటింటా పిచికారీ చేయిస్తున్నట్లు సర్పంచ్ సత్యనారాయణ కార్యదర్శి సన్యాసిరావు లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ఉన్న రావిమానుపాలెం, కొత్తపాలెం, వెలగలపాలెం గ్రామాల్లో స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నట్లు హెల్త్ అసిస్టెంట్ దేముడు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే మలేరియా స్ప్రేయింగ్ కార్యక్రమం నకు ఇంటింటికి వచ్చే హెల్త్ సిబ్బంది మరియు స్ప్రేయింగ్ సిబ్బంది కి అన్ని ఇళ్ల కుటుంబ సభ్యులు సహకరించగలరని సర్పంచ్ రత్నకుమారి వార్డు సభ్యులు సత్యనారాయణ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంజరింగ్ అసిస్టెంట్, ఏఎన్ ఎం అన్నపూర్ణ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి కార్యక్రమం.....

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజానా వీర సూర్య చంద్ర.....



**నాతవరం పెన్ పవర్ (జులై 09)**

ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి త్వరలో జనవాణి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజవర్గ ఇన్చార్జ్ రాజనా వీర సూర్య చంద్ర అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో వున్న వర్తక సంక్షేమ సేవా సంఘం కళ్యాణ మండపాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్ల పరిపాలనలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.ప్రజల యొక్క సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధొంచే విధంగా నర్సీపట్నంలో కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.ప్రజల యొక్క సమస్యలే ప్రధాన అజెండాగా జనసేన పార్టీ వుంటుందని,అందుకోసమే పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి త్వరలో 15 రోజులుకు ఒకసారి జనవాని కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు.జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని, వాటిని సంబందిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి 15 రోజుల్లో పరిష్కరించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని,తద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగిందని ఆయన అన్నారు.

## సర్పంచ్ అధ్యక్షతన గుమ్మిరేవుల పంచాయతీ గ్రామసభ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గుమ్మరేవుల పంచాయతీ యొక్క గ్రామసభ స్థానిక సర్పంచ్ ముర్ల కమలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలం కావడం వల్ల ప్రజలు జ్వరాలు ఇతర వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా ప్రతి గ్రామానికి దోమలు ప్రబలకుండా దోమల మందు పిచికారి చేయడం జరుగుతుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొండజర్త గ్రామానికి పాఠశాల మంజూరు చేయాలని,నేలజర్త గ్రామంలో మంచినీటి కులాయి పనులు మధ్యలోనే ఆపేసారని, పరసింగవరం రహదారి సమస్య పరిష్కరించాలని గ్రామ సభలో గ్రామస్తులు సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచి రోడ్లు మంచినీటి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,ఎన్డీఏ కూటమి సభ్యులు ముర్ల నారాయణ, నైని భోదరాజు,కిల్లో దన్ను మరియు గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణకై సూచనలు చేస్తున్న సిబ్బంది






**గాజువాక : పెన్ పవర్, జూలై 09**

మహావిశాఖ నగరపాలక సంస్థ65వ వార్డు భానోజీ కాలనీ శివాలయంలో సచివాలయం ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు కలిపి అతి సార వ్యాధిపై స్థానిక మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి 65వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రట్టి వాసు, బైపిల్లీ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు అనేవి ఎక్కువగా వస్తాయని డెంగ్యూ, చికెన్ గున్యా,మలేరియా వ్యాధులకు కారకాలైన దోమల పెరుగుదలను నిరోధించాలని దీనికి పరిష్కారం మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , మురుగునీటి కాలువలలో వాటర్ నిలవ లేకుండా చూసుకోవాలని సూచించారు. వేడి ఆహార పదార్థాలు తినడం , గోరువెచ్చని నీళ్లు తాగడం వలన ఆరోగ్యానికి మంచిది అని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ప్రసాద్. ఒడిసెల్ల ఈశ్వరరావు కనకాల త్రినాథ్. కోయ గురుమూర్తి. సింగంపల్లి దేవుడు బాబు.చౌడువాడ చిన్న. కింతల కోటి.తెలుగు యువత అధ్యక్షు కంచిపాటి అప్పలరాజు , నియోజకవర్గ మహిళా అధ్యక్షులు సుజాత, కాకి స్వరూప రాణి , సమ్మిడి ఉమ, కోరుకొండ మంగ, , గాజువాక బి సి సెల్ కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, అంగ కృష్ణప్రసాద్, సచివాలయం శానిటేషన్ సిబ్బంది , ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్లూమ్‌లో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**5 లక్షలు జిల్లా పరిషత్ నిధులు కేటాయింపు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09**

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర జిల్లా పరిషత్ నిధులు 5 లక్షలు కేటాయించి డ్రైనేజీ నిర్మాణాని శంకుస్థాపన చేశారు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయతీ, సెల్లూమ్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం ఆమే కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో చాలా గ్రామాలకు తాగునీరు, రహదారుల సౌకర్యం కల్పించేందుకు గత ప్రభుత్వం విస్తృత స్థాయిలోశ్రమించిందన్నారు. వైసిపి ప్రభుత్వం శక్తి మేరకు చేసిన కృషి ఫలితంగానే ఈరోజు అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పడిందని, ఇంకా చాలా గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.తన నిధులతో ఉమ్మడి విశాఖ జిల్లాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన ప్రతిచోటా రహదారుల నిర్మాణం చేస్తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడమే తన తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం కూడ గ్రామలలో మౌలిక సదపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింగరావు, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు పద్మారావు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ సీపీ సీని యర్ నాయకులు సన్యాసి, జోలాపుట్ ఎంపీటీసీ కమల, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన అమలు కాని పెన్షన్

**అర్హత ఉన్న పెన్షన్ మంజూరు కాలేదని వికలాంగుని ఆవేదన**

**తండ్రిని కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన యువకుడు మోహన్.**









**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.**

పాడేరు ప్రాజెక్టు అధికారే పెన్షన్ అప్లికేషన్ తిరస్కరిస్తే ! ఎవరికీ చెప్పుకోవాలో దిక్కు తోచని స్థితిలో అమాయక గిరిజన వికలాంగుడు ఆవేదన ఇదీ. పెన్షన్ పొందుటకు అన్ని అర్హతలు కలిగివుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ మంజూరు కాని వికలాంగు పెన్షన్. తండ్రీ లేరు, కుటుంబ పెద్ద దిక్కు అమ్మే.19 సంవత్సరాలు వచ్చిన ఒకరి మీద ఆధారపడి బ్రతకడం. పెదబయలు గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. నిరుపేద గిరిజన వికలాంగుడు పెన్షన్ కోసం సంవత్సర కాలం పాటు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పెన్షన్ మంజూరు చేసే నాధుడే కరువయ్యాడని కిల్లో మోహన్ రావు (19) అనే వికలాంగుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మోహన్ రావు విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బూసిపుట్




పంచాయతీ సంతవిధి గ్రామానికి చెందిన కిల్లో మోహన్ రావు అనే గిరిజన విద్యార్థికు పెన్షన్ మంజూరు కొరకు సదరన్ సర్టిఫికెట్ కలిగి ఉన్నాడు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పెన్షన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బూసిపుట్టు గ్రామ సచివాలయనికి వెళ్లి వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని రెండు దఫాలుగా దరఖాస్తులు చేసుకుంటే నా దరఖాస్తు తిరస్కరించారన్నారు. ఎందుకు దరఖాస్తు తిరస్కరించరని అడిగితే కారణం సచివాలయ సిబ్బంది చెప్పటం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. చిన్నతనం నుండే అనారోగ్యము కారణంగా వీపు పైన పెద్ద కణితి తయారయిందని దింతో సదరన్ బుకింగ్ చేసుకుని సర్టిఫికెట్ సైతం పొందానన్నారు. అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏడాదిగా తిరుగుతున్నప్పటికీ ఏ అధికారి కూడా పెన్షన్ మంజూరు చేయడం లేదన్నాడు. తండ్రి మరణించడంతో తల్లితో ఉంటూ కూలీ పనులు చేసి బ్రతుకుతున్నాన్నాడు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అదికారులు స్పందించి తనకు వికలాంగు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

## బ్రాహ్మణులను కించపరిస్తే కఠిన చర్యలు తప్పవు : విశాఖ సీ.పీ

**బ్రాహ్మణ సంఘాల ఫిర్యాదు పై స్పందించిన -విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బగ్చి**




**విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 09**

సమాజం లో అందరూ బాగుండాలి అని కోరుకునే బ్రాహ్మ ణ సమాజాన్ని కించ పరిచే వారిపై చర్యలు తీసుకుంటామని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బగ్చి తెలియ చేశారు. మంగళ వారం విశాఖ లోని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఆయన్ను కలిసి సోషల్ మీడియా వేదిక గా పైలా దాస్ అనే వ్యక్తి బ్రాహ్మణులను కించప రుస్తూ పెడుతున్న పోస్ట్ ల పై ఫిర్యాదు చేశారు. ఇతను గత కొన్ని నెలలుగా బ్రాహ్మణు లను కించపరుస్తూ పోస్ట్ లు పెట్టడం, వీడియోలు పెట్టీ అర్చక, పురోహిత, బ్రాహ్మణుల పరు వూ తీస్తున్నాడని ఆవేదన చెందారు. ఆయన సానుకూలంగా స్పందించారు. మీకు అండదం డగా ఉంటామని, సదరు వ్యక్తిని విచారించి, తగు చర్యలు తీసుకుంటామన్నారు. అతనికి మానసిక పరీక్షలు నిర్వహించి, సోషల్ మీడి యాలో ఎకౌంట్లు పై పరిశీలన చేస్తామన్నారు. అతన్ని మందలించి అవసరమైతే స్టేషన్లో కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బ్రాహ్మ ణులకు క్షమాపణ చెప్పిస్తామని తెలియచేశారు. సీ.పీ నీ కలిసిన బ్రాహ్మణ సంఘాల్లో విశాఖ కేంద్ర బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైక్య సంఘం, ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం, బాలభాను అర్చక పురోహిత సంఘం, మధు రవాడ బ్రాహ్మణ సంఘం, పరశురామ బ్రాహ్మణ సంఘం, గురజాడ బ్రాహ్మణ సంఘం విజయనగరం, గాజువాక గాయత్రి బ్రాహ్మణ సంఘం, విశాఖ జిల్లా అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం, ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర, అర్చక గ్రంథ నిధి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పోలీస్ కమిషనర్ ను బ్రాహ్మణ సంఘాల సభ్యులు ఆశీర్వాదం చేశారు.

## ప్రజలతో ముఖాముఖి డా.శంఖబ్రాత బాగ్చి




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 09 :**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్. మంగళవారం నగరంలో ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించు నిమి త్తం, పోలీసులతో ప్రజలకు సత్సంబంధాలు మరింత మెరుగు పరుచు నిమిత్తం ప్రజలతో ముఖాముఖిజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.సి.పి.నిర్వహించిన ఈ ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నగర శివార్ల లో, పోలీసు స్టేషన్ కు సుదూర ప్రాంతాలలో నివాసముండే ప్రజలను కలిసి ఆయా ప్రదేశాల లో భద్రతాపరముగా ఉండే సమస్యలను, పోలీసింగ్ ను అక్కడి ప్రజలతో సి.పి నేరుగా మాట్లాడి తెలుసుకొని వాటిని సకాలంలో పరిష్కరించడం గాజువాక స్టేషన్ పరిధిలో గల స్వతంత్ర నగర్ మరియు మందల కోలని ప్రాంతాల ప్రజలకు డంపింగ్ యార్డు ప్రక్కన నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం లో స్థానికులు తమ సమస్యలను సి.పి.కి విన్నవించారు. 01) దొంగల బెడద ఎక్కువగా ఉందని తెలుపగా, సి.పి ఆయా ప్రాంతాలలో బీట్ లు పెంచుతామని, వాలంటీ ర్లను కాపు కాయడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. 02)వారి ప్రాంతంలో రాత్రి పూట లైటింగ్ సరిప డినంత లేదనీ, లైట్లు సరిపడినన్ని అమర్చమని కోరారు, సిపి గారు స్పందిస్తూ లైటింగ్ మెరుగు పరచడానికి జి.వి.ఎం.సి వారికి తమ ప్రతిపాద న పంపి, వీలైనంత తక్కువ సమయంలో లై టింగ్ ఏర్పాటు పూర్తి అయ్యేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు. 03) వారి ప్రాంతం లో భద్రతా ప్రమాణాలు పెరిగే విధముగా సీ.సీ. టీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని కోరారు,సి.పి గారు స్పందిస్తూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు కు తగు ప్రణాళికా రూపొం దించి లోకల్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ తో ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. 04) కోలనీ చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగించమని కోరగా ,జి.వి. ఎం.సి వారి సహకారంతో చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగిస్తామని సి.పి తెలిపారు.

05) బహిరంగ ప్రదేశాలలో మద్యపానం ఎక్కు వగా ఉందని అదే విధముగా గాంబ్లింగ్, కోడి పందాలు జరుగుతాయి అని వాటిని అరికట్టమ ని కోరాగా, సి.పి మాట్లాడుతూ వీటిపై తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి వాటిని పూర్తిగా అరికట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధ ముగా స్థానిక స్కూల్, కాలేజి విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భముగా సి.పి మాట్లాడు తూ విశాఖ నగర పోలీసు కమిషన రేట్ పరిధి లో గల ప్రజలు అందర 7995095799 నంబరు ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, నగర ప్రజలు ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకో. వడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయంగా నాకు తెలియజేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

## కమనీయం సింహాద్రి అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, జులై 9**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 9**

గిద్దలూరు నియోజకవర్గంలో ని ఎస్సి ' బీసీ వసతి వృహాల్లో విద్యార్థుల కు వలసిన మౌలికసదుపాయాలు కల్పించాలని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి ఆదేశించారు తనుకూడా వసతి గృహాలు సందర్శిస్తామని వసతి గృహాల్లో వేరియేషన్ ఉంటే సహించేది లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు కొన్ని వసతి గృహాల్లో మెనూ సరిగా అమలు చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. వసథిగృహ సంక్షేమాధికారులు తప్పనిసరిగా వసతి గృహాలు వెళ్లి అందులో నివసించే విద్యార్థుల యోగ క్షేమాలను గమనిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు ప్రయివేట్ భవనాల్లో నిర్వహించే వసతి గృహాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉండేవిధంగా చూడాలని టాయిలెట్స్ బాతు రూములు విద్యార్థుల సంఖ్యకు సరిపడే విధంగా 'నీటివసతి ఉండే లా చర్యలు తీసుకోవాలన్నారు కొన్ని వసతి గృహాల్లో సిబ్బంది కొరత విషయాన్ని సంబంధిత శాఖ అధికారులతో సంప్రదించి ఖాళీలను భర్తీకి కృషి చేస్తామని తెలిపారు.